పెద్దవాగులో ఇసుక తోడేళ్లు

మెట్‌పల్లి మండలం వెల్లుల్ల శివారులో ఈ నెల 8న ఇసుక లోడ్‌తో పట్టుబడిన లారీ

- మెట్‌పల్లి డివిజన్ కేంద్రంగా జోరుగా వ్యాపారం
- ఇసుక రీచ్‌లలో అనుమతి పేరిట అక్రమ దందా!
- సమీప గ్రామాల నుంచి దోపిడీ
- నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు నిత్యం పదుల సంఖ్యలో లారీలు, ట్రాక్టర్లలో తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- పట్టించుకోని అధికారులు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 9: సహజ వనరు ఇసుకను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు. అడ్డూ అదుపు లేకుండా వాగులలో తవ్వకాలు చేపడుతూ అడ్డదారుల్లో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతానికి మెట్‌పల్లి ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున లారీల్లో అక్రమంగా ఇసుకను చేరవేస్తున్నారు. ఈ నెల 8న తెల్లవారు జామున అక్రమంగా ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ పోలీసు తనిఖీల్లో పట్టుబడిన విషయం తెలిసిందే. ప్రతి రోజూ లోడ్‌ల కొద్ది లారీల్లో ఇసుక తరలివెళ్తున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతున్నది. మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని మల్లాపూర్ మండలం సాతారం, మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ పెద్దవాగుల వద్ద ప్రభుత్వం తరపున ఇటీవల ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సంబంధిత తహసీల్ కార్యాలయం నుంచి నిర్ధేశిత రుసుం చెల్లించి అనుమతి పొందిన తర్వాతనే ఆయా రీచ్‌ల నుంచి ట్రాక్టర్లలో అవసరమైన వారు ఇసుకను తీసుకెళ్లాలి. కానీ అదేమి అమలు కావడం లేదని తెలుస్తోంది. ఇసుక దందా నడిపించే అక్రమార్కులే బినామీ పేర్లతో ఒకటి, రెండు ట్రాక్టర్ ట్రిప్పులకు అనుమతి పొంది ఒక్కో అనుమతి పత్రంతో మూడు, నాలుగు ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను రీచ్‌ల నుంచి తరలిస్తున్నట్లు సమాచారం. నిజానికి ఇసుక రీచ్‌ల్లో పగటి పూట నిర్ణీత వేళల్లో మాత్రమే ఇసుక తవ్వకం, రవాణా చేయాలి. సంబంధిత విభాగాల అధికారుల నిఘా లేకపోవడంతో ఇష్టారాజ్యం నడుస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మెట్‌పల్లి ప్రాంతంలోని పెద్దవాగులో ఇసుక తోడేళ్లు పడ్డాయి. పగలూ రాత్రి అనే తేడా లేకుండా మరీ బరి తెగిస్తున్నాయి. ఇసుకను చౌకగా అందించేందుకు మల్లాపూర్ మండలం సాతారం, మెట్‌పల్లి మండలం ఆత్మకూర్‌లో ప్రభుత్వం ఇటీవల ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయగా, ఇక్కడి నుంచే తోడేస్తూ రాత్రికి రాత్రే నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు జారగొడుతున్నాయి. దందా నడిపించే అక్రమార్కులే బినామీ పేర్లతో ఒకటి, రెండు ట్రాక్టర్ ట్రిప్పులకు మాత్రమే పర్మిషన్ పొంది, ఒక్కో అనుమతి పత్రంతో మూడు, నాలుగు లోడ్ల ఇసుకను తరలిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. మరోవైపు ఆత్మనగర్, కొండ్రికర్ల, రేగుంట గ్రామాల నుంచి ఇసుక భారీగానే తరలిపోతున్నది. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుండగా, చోద్యం చూస్తున్న ఉన్నతాధికారుల తీరు విమర్శలకు తావిస్తున్నది.

సమీప గ్రామాల్లోనూ తవ్వేస్తున్నరు..

ప్రభుత్వం అనుమతిచ్చిన ఇసుక రీచ్‌లలో పరిస్థితి ఇలా ఉంటే, మరో వైపు తవ్వకాలకు అనుమతి లేని ఆత్మనగర్, కొండ్రికర్ల, రేగుంట తదితర గ్రామాల శివారులలోని వాగుల నుంచి జోరుగా అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిసింది. వాగుల సమీపంలో పెద్ద ఎత్తున డంపులు చేసి, రాత్రి పూట పట్టణాలకు తరలిస్తున్నారు. ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతానికి లారీల్లో ఇసుక రవాణా జరగడం చర్చనీయాంశమవుతున్నది. నిజానికి ఆర్మూర్ డివిజన్‌లో ఇసుక వనరులకు కొరత లేదు. కానీ అక్కడ ఇసుక రీచ్‌లకు అనుమతి లేకపోవడం, మరో వైపు వీడీసీలు తమ గ్రామ శివారుల్లోని వాగులలో పట్టు బిగించడం వల్లే అక్కడి ఇసుక అక్రమార్కులు కొందరు ఇక్కడి నుంచి తరలిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఉన్నతాధికారుల ఆదేశాలతో సంబంధిత విభాగాల స్థానిక అధికారులు అప్పుడప్పుడూ స్పందిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుని చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇసుక లభ్యత కలిగిన వాగులు, ప్రభుత్వం అనుమతించిన ఇసుక రీచ్‌లపై సరైన నిఘా లేకపోవడం వల్ల ఇసుక అక్రమ దందాకు అడ్డుకట్ట పడడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

బీర్‌పూర్‌లోని లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఆవరణలో కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

లక్ష్మీనృసింహస్వామి ఆలయంలోకి స్వామివారి నామాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పక్కన మాజీ ఎమ్మెల్యే సుంకె

బీర్‌పూర్ క్షేత్రంలో ఎమ్మెల్సీ కవిత

- లక్ష్మీనృసింహస్వామి కల్యాణానికి హాజరు
- ప్రత్యేక పూజలు

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

సారంగాపూర్, ఫిబ్రవరి 9: బీర్‌పూర్ మండల కేంద్రంలోని లక్ష్మీనృసింహస్వామి బ్రహోత్సవాల్లో ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, ఎల్ రమణ, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి నిర్వహించిన శ్రీలక్ష్మి నరసింహుడి కల్యాణ వేడుకకు హాజరయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి రూ.32 లక్షలు మంజూరు చేయగా, పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఆలయ ప్రగతికి తనవంతు కృషి చేస్తానన్నారు. కాగా, కల్యాణ వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా, ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా, అనంతరం బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్‌వీ విద్యార్థి నాయకుడు జక్కుల వెంకటేష్ రిషిష్షన్ వేడుకలను ఆదివారం రాత్రి నిర్వహించగా, ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, మాజీ జడ్పీ సభ్యురాలు పాత పద్మ రమేశ్, కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, ఆలయ మాజీ చైర్మన్లు సాంబ్రూట్, నేరెళ్ల సుమన్ గౌడ్, రమణ రావు, మాజీ జడ్పీ సభ్యులు ముప్పాల జలజ, కొల్ముల రమణ, మాజీ ఎంపీపీ కొల్ముల శారద, ఈవో సంకటాల శ్రీనివాస్, రాంమోహన్‌రావు, సాగర్‌రావు, నీలగిరి రాజేందర్‌రావు, పునుగోటి ప్రశాంతి, ఉజ్జగిరి జమున, జనగం శ్రీనివాస్, మధుసుదన్‌రావు, బాలె సంజీవ్, బీర్‌పూర్, సారంగాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నేరెళ్ల సుమన్ గౌడ్, తేలు రాజు, మాజీ విండో చైర్మన్లు మెరుగు రాజేశం, సాగి సత్యం రావు ఉన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

ఉద్యోగులను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

జగిత్యాల, ఫిబ్రవరి 9: ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయూ కృషి చేస్తుందని ఆ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బోయినిపెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పీఆర్టీయూ 54వ ఆవిర్భావ వేడుకలను జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించగా, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం, బదిలీలు పదోన్నతులలో కౌన్సెలింగ్ విధానం, హైస్కూల్‌లలో ఫిజికల్ సైన్స్, ఇంగ్లిష్ పోస్టుల మంజూరు, మహిళ ఉపాధ్యాయులకు మెటర్నిటీ, చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయించిన ఘనత పీఆర్టీయూదేనన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా చాలా ఏండ్లుగా పీఆర్టీయూకు సేవ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కోగిల సత్యనారాయణ, పైడిపల్లి సత్యనారాయణ రావు, దండే గంగాధర్, మోర గోవర్ధన్‌ను సన్మానించారు. ఇక్కడ రాష్ట్ర నాయకులు ఏపీఎన్ రాజు, సురేఖ, జమున, కోగిల కృష్ణ, సత్యరాజ్, రవికుమార్, మహేశ్, సంధి శ్రీనివాస రెడ్డి, కుంభాల శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజేష్, రత్నాకర్ రావు, దుబ్బయ్య, రాజగోపాల్, వాజిద్, వసంత, అనూజ, చందన, శ్రీదేవి విద్యాదేవి, పద్మ, తరంగిణి పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సారంగాపూర్, ఫిబ్రవరి 9: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకుని గొప్పగా ఎదగాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు. ఆదివారం బట్టపల్లిలో అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చి, మాట్లాడారు. యువత ఆ మహనీయుడి మార్గంలో నడిచి విద్య, సంస్కారం పెంపొందించుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పూడూరి శోభన్, ప్రధాన కార్యదర్శి అర్రె ప్రేమనందం, మాజీ ప్రజాప్రతినిధులు బల్ముర్రి నారాయణ రావు, గుర్రం స్వామి, అర్రె లక్ష్మి, ఢిల్లి రామారావు, జోగినిపెల్లి సుధాకర్ రావు, కోల నర్సింహ రెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, నారపాక సాయిలు, జలపతి, ధర్మయ్య, ప్రసాద్, శాంసన్, శేఖర్, మల్లయ్య, శ్రీనివాస్, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు. కాగా, పోతారం గ్రామానికి చెందిన అనేగళ్ల గంగారం, మామిడి మల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు.

పంటల పరిశీలన

కొడిమ్యాల, ఫిబ్రవరి 9: పూడూర్ గ్రామంలోని వివిధ పంటలను రాజేంద్రనగర్‌లోని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా పామ్ ఆయిల్, చెరుకు తోటలు, ఆడ, మగ వరి పంటలను పరిశీలించారు. సాగు విధానం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మాజీ వ్యవసాయ విశ్వవిద్యాయల సలహా మండలి సభ్యులు వెల్ముల రాంరెడ్డి, చల్ల వెంకట్‌రెడ్డి, పోరండ్ల నరేందర్‌రెడ్డి ఉన్నారు.

రెడ్డి సంఘం కార్యవర్గం

కొడిమ్యాల, ఫిబ్రవరి 9: పూడూర్ గ్రామం రెడ్డి సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలువేరి నర్సింహ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఇనుగొండ ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. వీరి పదవీకాలం రెండేండ్లుగా ఉం టుందని సంఘ సభ్యులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు

పెగడపల్లి, ఫిబ్రవరి 09: పెగడపల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుమోటలపల్లికి చెందిన రైతు కొత్తపల్లి నర్సింహచారికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై రవికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహచారి కొంత కాలంగా పెగడపల్లిలోనే నివాసం ఉంటూ, భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పోలీస్‌స్టేషన్ సమీపంలోని ఓ చేను వద్ద పశువులను కట్టేసి ఇంటికి వచ్చే క్రమంలో కాలినడకన రోడ్డు పైకి వస్తుండగా, ఎదురుగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో నర్సింహచారి కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయమైంది. 108లో జగిత్యాలలోని దవాఖానకు తరలించినట్లు చెప్పారు. నర్సింహచారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు.

యాదవుల సభ్యత్వ నమోదు


సభ్యత్వ నమోదు రసీదులు అందిస్తున్న సంఘ సభ్యులు

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 9: ఐలాపూర్ అనుబంధ గ్రామమైన కిషన్‌రావుపల్లెలో ఆదివారం యాదవ సంఘ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘ అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్‌యాదవ్ మాట్లాడుతూ యాదవులను చైతన్యవంతం చేసేందుకే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని పలువురు యాదవులకు సభ్యత్వ నమోదు రసీదును అందజేశారు. ఇక్కడ కల్లూరి దేవయ్య యాదవ్, అరికంటి సాగర్‌యాదవ్, ముక్కెర రాజగంగారాం, మహేశ్‌యాదవ్, మధుయాదవ్, నరేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

పేదింటి పిల్లల చదువుకు భరోసా

జగిత్యాల ఫిబ్రవరి 9: తండ్రి చనిపోవడం, తల్లి జైలుకు వెళ్లడంతో దిక్కులేక ఆగమైన పేదింటి పిల్లల చదువులకు జగిత్యాలకు చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ భరోసా కల్పించారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం మల్లుపల్లికి చెందిన మాలే నారాయణను భార్య లక్ష్మి హత్య చేసింది. ఈ క్రమంలో తల్లి జైలుపాలు కాగా, అనాథలుగా మారిన సాహిత్య, సాత్విక్‌కు శివశంకర్ అండగా నిలిచారు. ఆదివారం వారి వద్దకు వెళ్లి అతని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.10 వేలు అందజేశారు.

ప్రమాదవశాత్తూ బావిలో పడి ఒకరి మృతి

కొడిమ్యాల(మల్యాల) ఫిబ్రవరి 9: కొండగట్టు సమీపంలోని బొజ్జ పోతన దగ్గరలో ప్రమాదవశాత్తూ వ్యవసాయబావిలో పడి ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం కరీంపేటకు చెందిన వెంగల సంపత్(45) ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి సంబంధించిన వ్యవసాయ క్షేత్రంలో 20 ఏండ్లుగా పనిచేస్తున్నాడు. జీవన్‌రెడ్డికి సంబంధించిన గొర్లను మేపుతున్నాడు. రోజువారీ లాగే ఆదివారం గొర్లు మేపి, బొజ్జ పోతన సమీపంలో చెట్టు కింద సేదతీరాడు. అనంతరం కాలకృత్యాలు తీర్చుకునేందుకు డబ్బాతో పురాతన బావి వద్దకు వెళ్లి నీళ్లు తోడుకునే క్రమంలో బావిలోనే పడ్డట్టు స్థానికులు తెలిపారు. సంపత్‌కు ఒక చేయి మోచేతి వరకే ఉండడంతో ఈత రాక మునిగి ఉంటాడని కుటుంబ సభ్యులు తెలపడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఫైర్ ఇంజన్ సాయంతో నీటిని తోడారు. కానీ ఫలితం లేకపోవడంతో జగిత్యాల రెస్క్యూ టీం వచ్చి మృతదేహాన్ని బయటకు తీశారు. సంపత్‌కు భార్య లక్ష్మి, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్టు పోయింది

★ చెన్నమల్ల సంతోష్ S/o. వేణుగోపాల్, గ్రా॥ రాజరాంపల్లి, మం॥ పెగడపల్లి జగిత్యాల జిల్లా. నా పాస్‌పోర్టు నాయొక్క ద్విచక్ర వాహనం పై రాజరాంపల్లి నుండి పెగడపల్లికి వెళ్తుండగా మార్గ మధ్యలో పడి పోయింది. పాస్ పోర్ట్ నెం॥ T6143455 దొరికిన వారు సంప్ర॥ 9550063982, 7095289534 (తగిన పారితోషికం ఇవ్వబడును.)

NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

మారుతీనగర్, ఫిబ్రవరి 9: మెట్‌పల్లి పట్టణంలోని వాసవి ఆలయంలో జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో చైతన్యనగర్ వాడకట్టు సంఘం-2 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని ఆదివారం నిర్వహించారు. అలాగే మహిళా కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారాన్ని మెట్‌పల్లి ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

విజ్ఞాన విహార యాత్రకు విద్యార్థులు

కథలాపూర్: విహారయాత్రలో విద్యార్థులు, హెచ్ఎంల బృందం

కథలాపూర్/మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 9: కథలాపూర్ జడ్పీ హైస్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 15 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. ఇటీవల ఐదో తరగతి అస్సెస్‌మెంట్-1 పరీక్షల్లో పాఠశాలల వారీగా టాపర్‌గా నిలిచిన ఇద్దరు విద్యార్థుల చొప్పున 30 మందిని తీసుకెళ్లగా, నిర్మల్ జిల్లా బాసరలో సరస్వతీ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం శ్రీరామసాగర్ ప్రాజెక్టును, సారంగాపూర్‌లోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించారు. ఇక్కడ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మారంపెల్లి అర్జున్, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, పరమేశ్వర్, కృష్ణారావు, బాలకిషన్, సాయిరెడ్డి, విజయ్, చంద్రమౌళి పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆదివారం బాసరకు వెళ్లి శ్రీ సరస్వతీదేవిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు జరిపారు. నిజామాబాద్ జిల్లాలోని అలీసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. విద్యార్థుల వెంట హెచ్ఎం రాజు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, ఫిబ్రవరి 9: పట్టణంలోని కల్లూరు రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం నిర్వహించే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఈ ఆంజనేయరావు ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. సబ్ స్టేషన్ ఆవరణలో ఉదయం 10 నుంచి 1 గంట వరకు నిర్వహించే పరిష్కార వేదికకు పట్టణ, పరిసర గ్రామాలకు చెందిన వినియోగదారులు తమ సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

తల్లిదండ్రులను పోషించకపోతే చర్యలు

జగిత్యాల, ఫిబ్రవరి 9: తల్లితండ్రులను పోషించని పిల్లలపై చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ హెచ్చరించారు. తల్లిదండులను పోషించని కొడుకులు, కూతుర్లు, వారి కోడళ్లకు సంఘ ప్రతినిధులు ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. దీంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చూసుకుంటామని సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఇక్కడ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు గొరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాశ్‌రావు, కరుణ పాల్గొన్నారు.

కామన్ డైట్ ప్రకారం భోజనం పెట్టాలి

- అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి
- జగిత్యాల గురుకుల కళాశాలలో తనిఖీ

వంటగదిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

జగిత్యాల, ఫిబ్రవరి 9: గురుకుల పాఠశాల వసతి గృహాల్లో కామన్ డైట్ ప్రకారం భోజనం పెట్టాలని అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జ్యోతిబా పూలే గురుకుల కళాశాలను ఆదివారం తనిఖీ చేశారు. హాస్టల్, తరగతి గదులు, నివాస గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కామన్‌డైట్ అమలు తీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ నిర్వహణపై గురుకుల పాఠశాల ఇన్‌చార్జి అధికారికి పలు సూచనలు చేశారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారిని ఆదేశించారు.

బైక్ దొంగల ముఠా అరెస్ట్

- ఐదు ద్విచక్రవాహనాలు, కారు స్వాధీనం

నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 9: జిల్లాలో కొద్దిరోజులుగా ద్విచక్రవాహనాలు ఎత్తుకెళ్తున్న దొంగల ముఠా పోలీసులకు చిక్కింది. జగిత్యాల డీఎస్పీ దురిశెట్టి రఘుచందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గత జనవరిలో తిప్పన్నపేటలో ఇంటి ముందు పార్కు చేసిన బైక్‌ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించిన ఘటనలో నమోదైన కేసుపై పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టారు. జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రెండు స్పెషల్ టీంలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ టీం ఆదివారం ఉదయం తిప్పన్నపేట శివారులో ఓ కారును ఆపి తనిఖీ చేయగా, అందులో అనుమానాస్పదంగా వస్తున్న మంచిర్యాల జిల్లా కలమడుగు మండలం జన్నారం గ్రామానికి చెందిన జక్కుల గోపాల్, సింగం రాజు, నేరెళ్ల నరేష్, సంపతి కుమారస్వామితోపాటు కొమురంభీం అసిఫాబాద్ జిల్లా తిర్యానికి చెందిన బుర్ర రాజేందర్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే ఇటీవల జిల్లాతోపాటు పలు ప్రాంతాల్లో చోరీకి గురైన బైకులను వారే దొంగలించినట్లు ఒప్పుకున్నారు. సారంగాపూర్ మండలం పెంబట్ల, దండేపల్లిలోని వెలగనూర్, చిన్న బెల్లాల్, జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేటలో బైకులు అపహరించుకుపోయినట్లు చెప్పారు. వాహనాలు దాచిపెట్టిన ప్రదేశాన్ని చూపించారు. దీంతో ఐదు బైకులు, ఒక కారు, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. కాగా, నిందితులను చాకచక్యంగా పట్టుకున్న జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్ఐ సధాకర్, సిబ్బందిని ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

అ'పూర్వ' సమ్మేళనం

న్యూ హైస్కూల్ పూర్వవిద్యార్థుల గ్రూప్ ఫొటో

జగిత్యాల టవర్ సర్కిల్, ఫిబ్రవరి 9: జిల్లా కేంద్రంలోని న్యూ హైస్కూల్ 1989-90 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఒక్కచోట చేరారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని, రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఆనాటి గురువులు గడ్డల కైలాసం, కిషన్, గంగాధర్‌ను సన్మానించారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తిరుపురం రాంచందర్, ఎర్రోజు రజన్ కుమార్, తోట జితేందర్, లింగ శ్రీనివాస్, మధుసూధన్, మన్నాన్, మల్యాల అశోక్, అతావుల్లా, నక్క గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే 1995-96లో గీతా విద్యానిలయం ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జిల్లా కేంద్రంలో సమ్మేళనం నిర్వహించుకున్నారు.